RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 323 పేజీలు - 08 మంగళవారం 14 అక్టోబర్ 2025

## కొత్త మద్యం పాలసీపై పిటిషన్

### - విచారణ 2వారాలకు వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్13:** తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని.. డబ్బును తిరిగిచ్చేలా ఆ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై ఆబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.



## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

### - ఏపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో మిగతా2లో...




## శాంతి ఒప్పందంలో బందీల విడుదల

### - స్వాగతించిన ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా సజీవంగా ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేయడాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లకు పైగా హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలను స్వాగతిస్తున్నాం. బందీల స్వేచ్ఛ.. సంబంధిత కుటుంబాల ధైర్యానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్థిరమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి గుర్తింపుగా నిలుస్తోంది. మిగతా2లో...

## సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష





**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్13:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట ఘటన

- సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం
- జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు




## యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

- పార్లమెంటులో ప్రసంగం..స్వాగతించిన ఎంపిలు
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు
- అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ







## అద్భుతంగా మేడారం అభివృద్ధి

- గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష
- 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య

**తొలి అక్షరం/ములుగు,అక్టోబర్13:** మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా2లో...

## రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

- పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం
- ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 13:** రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని



పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ మిగతా2లో...

## ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

- వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్13:** బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ ఆన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం మిగతా2లో...

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 13:** చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మిగతా2లో...

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు







## లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాంమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 13:** పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చి చెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీ సింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసు ల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

**తొలి అక్షరం/టెల్‌అవీవ్, అక్టోబర్ 13:** హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 13:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల పక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహారణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

# జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 13:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశం చేశారు.

# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# శాంతి ఒప్పందంలో బందీల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నాం' అని పేర్కొంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్‌లు ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలోనే నేడు 20 మంది సజీవ బందీలను హమాస్ అప్పగించింది. 28మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను కూడా త్వరలోనే అప్పగించనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.

# కరూర్ తొక్కిసలాట ఘటన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.

# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

(మొదటి పేజీ తరువాయి)

అసాధ్యం అన్న విషయం రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాథ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీ ఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈ సారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు.

# ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# ప్రతిష్టాపనకు ముస్తాబయితున్న నవగ్రహ మండపం

- ప్రతిష్టాపనలో భాగంగా అన్నప్రసాధన వితరణకు ముందుకు వచ్చిన దాతలు









**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 13:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు పూజ అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించిన గణపతి శివలింగ సహిత నవగ్రహ అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయంలో నవగ్రహ మండపాన్ని నిర్మించడం జరుగుతుంది ప్రతిష్టాపన మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబ్ చేయడం జరుగుతుంది అదేవిధంగాప్రతిష్టాపన మహోత్సవం రోజు అన్నప్రసాదానికి దాతలు తాళ్లపల్లి కిరణ్మై రాజన్న దంపతులు ముందుకు రావటం జరిగింది అదేవిధంగా ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ పండగ లాగా జరుపుకుంటూ ప్రతి ఒక్కరూ తారతమ్యాలు లేకుండా ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని తెలిపారు.

# అరవ్ సాయికి అవార్డు





**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి సూర్యదేవర ఆరో ఆరవ సాయి కి మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డు లభించింది. గణపురం మండల కేంద్ర వాస్తవ్యులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల కుమారుడు సూర్యదేవర ఆరవ సాయి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్నాడు తనకు చిన్నతనం నుండే శ్లోకాలు పద్యాలు హనుమాన్ చాలీసా గణపతి తాళం గరుడ గమన వంటి మొదలగు పద్యాలు శ్లోకాలు ధారలంగా ఇట్టే వల్లే వేసి అవలీలగా అద్భుతంగా చదవగలడు ఇతనిక చిన్నతనం నుండే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రోత్సాహం, శ్రద్ధతో భక్తి భావం క్రమశిక్షణ అలవర్చే విధంగా ప్రోత్సహిస్తున్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మేనేజ్మెంట్ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... ఇలాంటి పిల్లలు అరుదుగా ఉంటారని ఇలాంటి పిల్లలను ప్రోత్సహించడం ద్వారా ఇంకా స్టేట్ సెంట్రల్ లెవెల్ లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఇలాంటి పిల్లల్ని ప్రోత్సహించడం వల్ల పేరెంట్స్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. పేరెంట్స్ తీసుకునే శ్రద్ధ చాలా అద్భుతమని ఇలాగే ఇతర పేరెంట్స్ కూడా తమ తమ పిల్లల్ని భక్తి భావం పెంపొందే విధంగా క్రమశిక్షణ పెంపొందించే విధంగా లక్ష్య సాధన దిశగా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ కోరారు అలాగే కార్యక్రమానికి మేనేజ్మెంట్ టీచర్స్ పేరెంట్స్ హాజరై అబ్బాయికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి జన్మదిన వేడుకలను రాజన్నల కుల సంఘం మేకల మండి వద్ద వర్షంలో సైతం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా,స్పీకర్ గా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని,రానున్న రోజుల్లో మళ్ళీ భూపాలపల్లి ఎమ్మెల్యేగా సిరికొండ మధుసూదనా చారిని గెలిపించుకుంటామని రాజన్నల కులస్తులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి,మొగిలి శీను,రాయగట్టయ్య, కొమురయ్య,రాజయ్య, మల్లయ్య,అంజయ్య,జన్నే సుమన్,ఎడ్ల విద్వత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే

**తొలి అక్షరం :వలిగొండ, అక్టోబర్, 13:** వలిగొండ లో అకాల వర్షానికి కారణంగా కళ్ళంలోని ఆరబెట్టిన ఒడ్లు అన్ని, పూర్తిగా తడిసి, వరద కారణంగా, నీటిలో కొట్టుకుపోయాయి, రైతులు దుఃఖ సముద్రంలో మునిగిపోయారు, ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట వరదలో కొట్టుకపోయి నందుకు, వలిగొండ పట్టణంలోని రైతులందరూ, తీవ్ర నిరాశకు గురయ్యారు, రైతుల బాధలను కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వలిగొండ మార్కెట్ యార్డ్ నుండి సందర్శించారు, వాళ్లకి భరోసా కల్పిస్తూ, తడిసినవడ్లను కొంటామని, ప్రభుత్వం తరపున రైతులకు నష్టపరిహారం అందిస్తామని వాళ్లకు మనోధైర్యాన్ని ఇచ్చారు, రైతులు మోట రాములు, గంగ దారి రాములు, ఎర్రబో లు జంగయ్య, రాస బాలమని, ఇంకా చాలామంది రైతులు, రైతుల వివరాలు తెలియాల్సి ఉంది, ఎమ్మెల్యే తో పాటు స్థానిక ఎమ్మార్వో , బత్తిని సహదేవ్, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ సర్పంచ్ బోల శ్రీనివాస్ కొండూరు సాయి, కొండూరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి రేసులో విడిదినేని అశోక్

- గ్రామస్థాయి మంచే పార్టీ బలోపేతం లక్ష్యం
- బుద్దారం సర్పంచ్ నుంచి వైస్ ఎంపీపీ వరకూ అశోక్ ప్రయాణం





**తొలి అక్షరం/గణపురం అక్టోబర్ 13:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గణపురం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తన దరఖాస్తు పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని,పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గణపురం మండలం బుద్ధారం చెందిన ఆయన గ్రామస్థాయి నుండే ప్రజలకు సేవ చేస్తూ 2006లో బుద్ధారం గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం తన సేవలు మండల ప్రజలు గుర్తించి మండల వైస్ ఎంపీపీ గా అవకాశం కల్పించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులు చేసిన. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిల్చానని ఆయన అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లి లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ విధంగా పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య పరంగా పరిశీలించి తగిన మద్దతును ఇవ్వాలని అశోక్ విజ్ఞప్తి చేశారు.

# పెద్దవంగరలో అనుమతులు లేకుండా ఎస్సారెస్పి కాలువ మట్టి తవ్వకాలు

- యదేచ్ఛగా మట్టి దందా,
- నిమ్మకు నీరు ఎత్తనట్లుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం






**పెద్దవంగర అక్టోబర్ 13తొలి అక్షరం:** మండల కేంద్రంలో మట్టి మాఫీ మాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేరుతో ప్రైవేట్ వ్యవస్థకు దారి మళ్లిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రెట్టింపు రేట్లతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఏర్పరుస్తున్నారు. మరి అధికారులు ఏమైనట్టు ఇంత మట్టి మాఫియా, దళారి వ్యవస్థ మితిమీరిపోతున్న అధికారులు నిమ్మకు నీరెత్తన్నట్లుగా ఉన్నది ప్రైవేట్ వెంచర్లు, ఫంక్షన్ హాల్స్ కాకుండా ఇతరాత్రా ప్రైవేట్ దందాలకు తెర లేపుతూ మట్టి మాఫియా దళారులు అధికార యంత్రాంగాన్ని బురిడీ కొట్టించి నమ్మించి ఎస్సారెస్పీ కాల్వకు ఉన్న మట్టిని మొత్తం గద్దల్లాగా తోడేశారు. ఒక్కసారి ఎస్సారెస్పీ కెనాల్ పెద్దవంగరకు వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుంది మరి ఈ పరిస్థితి ఎందుకు దాపురించింది అధికార యంత్రాంగం లోపమా లేదా అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా అనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా ఈ యొక్క దళారి వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చి పేద ప్రజలకు లబ్ధి జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

# లక్ష్మీపురం రహదారి ప్రజలను మట్టి బందీలుగా మార్చింది

- ఎమ్మెల్యే మురళి నాయక్ "రహదారి చేయండి లేక మమ్మల్ని చూడండి!"
- ఇనుగుర్తి చేరుకోవడం ప్రయాణం కాదుప్రాణపణం
- వర్షం పడితే గ్రామం గుండా కాకుండా గుంటల గుండా ప్రయాణం
- రోడ్డు లేక అంబులెన్సులు, ఆటోలు, బస్సులు రావడమే దూరం
- విద్యార్థుల భవిష్యత్తు బురదలో, మహిళల కన్నీళ్లు మట్టిలో కలుస్తున్నాయి
- "ఎన్నికలపుడు తలుపు తట్టిన ఎమ్మెల్యే







**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 13:** లక్ష్మీపురం నుంచి ఇనుగుర్తి మండలానికి వెళ్లాలి అనేది ఈ కాలంలో కూడా మహాపరీక్షగా మారింది. గ్రామాన్ని మండల కేంద్రంతో కలుపుతున్న రహదారి పరిస్థితి చూడగానే అభివృద్ధి అన్న పదం ఇక్కడికి చేరలేదని ఎవరికైనా అర్థమవుతుంది. పెద్ద గుంటలు, బురద, ఇసుక, అడ్డంకులుప్రజలు ఎదుర్కొంటున్నవి ఇవే. వర్షాకాలం మొదలైతే అయితే గ్రామం "రహదారి లేని దీవిగా" మారిపోతుంది. అత్యవసర వైద్యం, ప్రసవ కేసులు, ప్రమాదాలుఏ సందర్భానికైనా అంబులెన్స్ రావడం దూరమైతే, బర్తీ అయిన రిక్షా కూడా లోపలికి దిగదు. విద్యార్థులు స్కూల్కి వెళ్లడం యుద్ధంబీ ఉద్యోగులకు సమయానికి చేరుకోవడం అదృష్టంబీ వృద్ధులకు బయటికి అడుగుపెట్టడమే భయం. గ్రామస్తుల మాట "ఓటు కోసం మా బాట పట్టిన మురళి నాయక్ ఇప్పుడు మా మాట వినడం లేదు. మట్టిలో మేమున్నాం, కాని ఆయన మాత్రం కుర్చీలో ఉన్నారు. ఇదేనా ప్రాతినిధ్యం?" పలుమార్లు వినతులు చేసినా అధికారులు కదలకపోవడంతో,గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 13:** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల పట్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ మహమ్మద్ అప్సర పాషా పేర్కొన్నారు సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ జిపి పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యం నీళ్లు నిలవకుండా పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని రక్షిత మంచినీటి బావుల్లో కలుషితం నీటి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిపి సేవకులు తప్పనిసరిగా గ్రామాలు పర్యటిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పెద్ద ముప్పారం వద్ద పొంగిపొర్లుతున్న పాలేరు వాగు



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 13:** మండలంలోని పెద్ద ముప్పారం వద్ద పాలేరు వాగు గత రెండు రోజులను కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతుంది ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాలేరు వాగు సమీప రైతులు అప్రమత్తంగా ఉండి వ్యవసాయ పనులకు వెళ్లాలని రెవెన్యూ మండల పరిషత్ అధికారులు సూచిస్తున్నారు ఇటు పోలీసు అధికారులు సైతం వర్షం పట్లఅప్రమత్తంగా ఉండి బావులు దగ్గర వెళ్లాలని సూచిస్తున్నారు.

# ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని కర్కపల్లి గ్రామ లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ప్రధాన ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదానా చారి జన్మదిన పురస్కరించుకొని సోమవారం సిరికొండ వీర అభిమాని మూల యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు పెంచాల రవీందర్, మల్లారెడ్డి, జట్టి కిరణ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాంనార్సిహ రావు, కిట్టయ్య, రఘు, రవి, రామ్, వెంకన్న, మహేష్, సత్యం, ఆనందం, ప్రవీణ్, అనిల్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతిపత్రం అందచేసిన చేనేత కార్మికులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఆలేరు పట్టణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి చేనేత కళాకారుల ఋణ మాఫీ,నేతన్న భరోసా పథకంపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది 9 సెప్టెంబర్ 2024 నా హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఐఐహెచ్టి ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్రంలో చేనేత కళాకారుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతన్నలకు హామీ ఇచ్చారు. నేటి వరకు కూడా ఏ ఒక్క చేనేత కళాకారుడుకి కూడా ఋణ మాఫీ కాలేదు. అలాగే నేతన్న భరోసా కింద సంవత్సరానికి చేనేత కళాకారునికి, 18000రూ, అనుబంధ కార్మికునికి 6000 రూ నేరుగా నేతన్న అకౌంట్లో జమ చేస్తాము అనే హామీ ఇవ్వడం జరిగింది. ఇంత వరకు అమలు కాలేదు. నేతన్న బీమా పాలసీ పెండిగ్ ఉన్న బీమలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని చేనేత కళాకారులు కోరారు. ఆలేరు పట్టణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్దులు,అందే రాములు,చింతకింది నర్సింములు,ఎలగందుల రామఋషి, ఎలగందుల శివ, ఎలగందుల నాగరాజు,చింతకింది భాస్కర్ పాల్గొన్నారు.

## కుక్కడంలో కుక్కల భయం.. ఇకనైనా అధికారులు స్పందించాలి



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/ అక్టోబర్ 13:** మండలంలోని కుక్కడం గ్రామంలో కుక్కలు అధికంగా సంచరిస్తున్నాయి. ప్రస్తుతం కుక్కల దాడిలో గాయపడిన వ్యక్తులకు రెబిస్ వ్యాధి సోకి, వ్యాధి లక్షణాలతో మెల్ల, మెల్లగా తన యొక్క ఆరోగ్యం క్షీణించి మరణిస్తున్న విషయం అందరికి తెలిసిందే, కాలనీ లలో చిన్న పిల్లలను విచక్షణా రహితంగా కుక్కలు గుంపులుగా చేరి, పిల్లలను పీక్క తింటున్న వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే, కావున గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కలు అధికంగా కనపడటం వలన ప్రజలు ఇంట్లో నుండి, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడం కోసం, బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు, మరియు ముఖ్యంగా చిన్న పిల్లలు స్కూలుకు బయలుదేరే సమయంలో బయటికి రావాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కావున గ్రామ ప్రజలను కుక్కల భారీ నుండి కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ





**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి శారదా దశదినకర్మ కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని ఆమె చిత్రపట్టం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల కేశవ్ రావు, భూపాలపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు గారు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మెన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

- ఇప్పటికే రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారు
- రైతుకు మద్దతు ధర ఖచ్చితంగా చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 13:** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఇప్పటికే పంటలను కోస్తూ ధాన్యాన్ని నిల్వ చేసుకుంటున్నారని, కొందరు రైతులు తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడు మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా ప్రభుత్వం మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 ఉందని, ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధర వర్తించే విధంగా సమంత శాఖ అధికారులు చొరవ చూపాలని కోరారు. పలు ప్రాంతాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల రైతులు తమ పంటను కేవలం రూ.1800 నుంచి 2000 లకే క్వింటాలు చొప్పున అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు.

## దుర్గామాత పట్టు వస్త్రాల పవిత్ర సమర్పణ

- సమ్మయ్యకు అన్నదాత యువసేన ఘనాభివందనం
- తొమ్మిది రోజుల విశేష అలంకరణల అనంతరం పట్టు వస్త్రాల భేటీ
- కలుశంతో పాటు పూజా వస్త్రాల సమర్పణ ఘనంగా నిర్వహణ
- కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు ప్రత్యేక గౌరవం
- అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల సమిష్టి భాగస్వామ్యం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 13:** కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో దుర్గా భవాని అమ్మవారి తొమ్మిది రోజుల ప్రత్యేక పూజలు వైభవంగా ముగిశాయి. అమ్మవారి అలంకరణలో ప్రతిరోజూ వినియోగించిన పవిత్ర పట్టు వస్త్రాలు మరియు కలుశాన్ని అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకుడు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, "దుర్గామాత ప్రసాదంగా నాకు అందించిన ఈ పవిత్ర పట్టు వస్త్రాలు మరియు కలుశం అపూర్వ గౌరవం. ఈ సత్కారం జరిపిన అన్నదాత యూత్ అసోసియేషన్ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.పాల్గొన్న వారు:కమలాకర్, రాజు, మధుకర్, నరేందర్, విక్రమ్, శివరామకృష్ణ, రాజేందర్ తదితర అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధోని సుశ్రీత్ అకాల మరణం కుటుంబానికి అండగా సమ్మయ్య గౌడ్ పరామర్శ

- ఒక్క క్షణంలో చీకటిలో ముంచిన విషాద ఘటన
- సమాచారం తెలిసిన వెంటనే చేరుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ నాయకుడు సమ్మయ్య గౌడ్
- నివాళులతో పాటు కుటుంబానికి ధైర్యం, తోడ్పాటు హామీ
- ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యూత్ ఒకే వేదికపై సానుభూతి వ్యక్తం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 13:** కేసముద్రం మండలం పెద్దమోరి తండలో అకాల మరణం రూపంలో నిశ్శబ్దపు తుఫాను జనాలను కుదిపేసింది. కొత్తూరు గ్రామానికి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను–కవితల కుమారుడు సుశ్రీత్ దరహాస్ (ధోని) మరణవార్తతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన తెలిసిన క్షణాల్లోనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అక్కడికి చేరుకున్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి, ధృఢమైన మనోధైర్యం కల్పిస్తూ శాంతి కోసం ప్రార్థించారు. సుశ్రీత్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, అందే గురువయ్య, మేడి సుధాకర్, సారంపల్లి పెద్ద వెంకట్ రెడ్డి, భానోత్ కిషన్ నాయక్, శీలం నవీన్, అందే అనిల్, అందే సునీల్, మట్టే రాఘవ, మేడి నవీన్, మేడి మోహన్, మట్టే ఉదయ్, అందే చింటూ, అందే నవీన్, దడిపల్లి యాకూబ్, కంటిపూడి కవిత, గడిపెల్లి ఉమా, అందే లక్ష్మి, మట్టే పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ లయన్స్ క్లబ్‌కు టాప్ ఫర్ఫార్మెన్స్ అవార్డు

- జిల్లా ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 13:** సేవా కార్యక్రమాల నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొర్రూరు లయన్స్ క్లబ్ మేటి క్లబ్ గా నిలిచింది.ఉమ్మడి జిల్లాలోని 77 క్లబ్ లలో ఉత్తమ పనితీరు కనబరిచిన క్లబ్ గా తొర్రూరు లయన్స్ క్లబ్ నిలిచింది.తాజాగా హనుమకొండలో లయన్స్ క్లబ్ త్రైమాసిక పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తొర్రూరు లయన్స్ క్లబ్ ఫస్ట్ బెస్ట్ టాప్ ఫర్ఫార్మెన్స్ పురస్కారం అందుకుంది.లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్ణం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మూడు మాసాల్లో 300 పైచిలుకు సేవలు అందించినందుకు గాను తొర్రూరు క్లబ్ కు ఈ పురస్కారం దక్కింది.ఎల్సీఐఎఫ్ ఏరియా ప్రతినిధి దీపక్ భట్టాచార్య,జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఉప గవర్నర్లు నరహరి సుధాకర్ రెడ్డి,పుట్ట హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్లు కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు ల సమక్షంలో డాక్టర్ రామ నర్సయ్య పురస్కారాన్ని అందుకున్నారు. సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, అవసరార్థులకు సేవలు అందించడంలో క్లబ్ ఎప్పుడూ ముందు ఉంటుందని జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు.డాక్టర్ రామ నర్సయ్య ఉత్తమ నాయకునిగా వ్యవహరిస్తూ తొర్రూరు లయన్స్ క్లబ్ ను ఉత్తమంగా నిలిపారని, సేవల వేగం పెంచారని కొనియాడారు. పిజిడి, ఆర్ సి,జెడ్ సిలు డాక్టర్ రామ నర్సయ్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్,జిల్లా ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న,డాక్టర్ శారద,రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్,ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్, క్లబ్ సెక్రటరీ మూడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాత్రికేయునికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.కొమురయ్య



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 13 :**ములుగు జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయునికి ఇళు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొమురయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో జర్నలిస్టులకు అదిగో ఇండ్లు ఇదిగో ప్లాట్లు అన్నట్లుగా వ్యవహరించింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా జర్నలిస్టులను రేవంత్ రెడ్డి సర్కారు విస్మరించిందని ఆయన ఆరోపించారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు ప్రతిపక్షంలో ఉండి, 2023 అసెంబ్లీ ఎన్నికల హామీలలో భాగంగా జర్నలిస్టుల కోసం ఇది చేస్తాం అది చేస్తాం మీ బాధలు మాకు తెలుసు, జర్నలిస్టులకు అండగా ఉంటామని తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి జర్నలిస్టులను ఆదమరిచిందని ఆయన విమర్శించారు. జర్నలిస్టులకు ఇప్పటివరకు ఏ విధమైన సంక్షేమ ఫలాలు అందించలేదని, సొంతింటి కల నెరవేరకముందే ఎంతోమంది పాత్రికేయులు అమరులయ్యారు. ఏలాంటి జీవన భృతి లేకుండా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా.. అన్నట్లుగా ములుగు జిల్లాలో గత పాలనాధికారి కలెక్టరేట్ సిబ్బందికి, వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా పని చేస్తున్న సిబ్బందికి ఏ ఆంక్షలు లేకుండా ప్రభుత్వ భూములను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇండ్ల ప్లాట్లను అప్పనంగా అప్పచెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల విషయానికి వచ్చేసరికి ఎక్కడ లేని ఆంక్షలు విధించి, జర్నలిస్టులకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వడానికి అడ్డుకట్ట వేస్తున్నారు ఇదెక్కడి అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు జర్నలిస్టులపై ఇంత కఠినత్వం ఎందుకు అని ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి ఏ ఆంక్షలు లేకుండా, చిన్న, పెద్ద పత్రికలని తేడా లేకుండా వివిధ యూనియన్లకు అతీతంగా ఇల్లు,ఇళ్ల స్థలాలుకేటాయించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోరారు.

## విద్యార్థి దశలోనే సేవాద దృక్పథం అలవర్చుకోవాలి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 13:** విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు.మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా మూడవరోజు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా 50 మంది వాలంటీర్లు ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారి బి. నందనాదేవిలు అభినందించారు.డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ ....విద్యార్థుల్లో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొందించేందుకు, సమాజం పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు అభినందనీయమన్నారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, శంకర్, మానస, అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సేవా తరుణికి సెకండ్ అవార్డు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 13:** సేవా తరుణి ప్రెసిడెంట్ లయన్ శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కి డిస్టిక్ సెకండ్ బెస్ట్ క్లబ్ అవార్డు లభించింది.తాజాగా వరంగల్ నాని గార్డెన్స్ లో జరిగిన 2025–26 సంవత్సరానికి జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ఆధ్వర్యంలో జరిగిన ఫస్ట్ క్వాటర్ అవార్డ్స్ అండ్ మిషన్ 1.5 లో జిల్లాలో 77 క్లబ్బులు పోటీ పడగా ఆల్ గ్లోబల్ కాజెస్ పూర్తిచేసిన క్లబ్ గా తొర్రూరు సేవా తరుణి కి సెకండ్ బెస్ట్ క్లబ్ అవార్డు వచ్చింది.ఎల్సిఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ దీపక్ బట్టా చార్య చేతుల మీదుగా క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి రెడ్డి, సెక్రటరీ పద్మావతి, జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, లయన్ వజినపల్లి శైలజ,లయన్ ఉమా రెడ్డిలు అవార్డును స్వీకరించారు. అనంతరం శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 340 సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.రాబోయే రోజులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య ఐపిడి జి,ఎఫ్ విడి జి,ఎస్ వి డిజి,, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్, గ్యాట్ లీడర్స్, ఆర్ సి, జెర్సీలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటేలో సత్తా చాటిన బుడోఖాన్ విద్యార్థులు

- వివిధ పథకాలు సాధించిన యాదవ్ బుడఖాన్ కరాటే క్లబ్,విద్యార్థులు
- అభినందించిన కరాటే మాస్టర్లు
- మలేషియా దేశానికి చెందిన గ్రాండ్ మాస్టర్ చేతుల మీదుగా మెడల్స్ అందజేత





**తొలి అక్షరం/ఫరూక్ నగర్, అక్టోబర్ 13:** పట్టణంలోని రంగనాయక ఆడిటోరియంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో షాద్నగర్ పట్టణానికి చెందిన యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ కు చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు.కరాటే క్లబ్ చెందిన షాద్ నగర్,సిద్దాపూర్,కడియాల కుంట తండా,మామిడిపల్లి,క్లబ్ లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు వివిధ కేటగిరిలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు.కటాస్ మరియు కుమితే, వెప్పెన్ విభాగాల్లో పాల్గొన్నారు.విద్యార్థులు బంగారు,వెండి,కాంస్య పతకాలను గెలుపొందడం జరిగింది.గెలుపొందిన విద్యార్థులకు మలేషియా దేశానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులతో పాటు బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్, సీనియర్ మాస్టర్ నరేందర్ నాయక్, ఉత్తేజ్, గోపి నాయక్, పిరు నాయక్, వినయ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఇంజనీరింగ్ అధికారుల నిరక్ష్యం వాహన దారులకు శాపం

- చెరువుల మారిన రైల్వే బ్రిడ్జి
- రామన్నపేట నుండి సిరిపురం వెళ్లే మార్గంలో ఉన్నటువంటి రైల్వే ట్రాక్ (బ్రిడ్జి) కింద ఉన్నటువంటి నీటిని తొలగించాలి
- ధర్మ సమాజ్ పార్టీ మండల కార్యదర్శి: నకిరే కంటి స్వామి





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 13:** రామన్నపేట నుండి సిరిపురం మరియు వెళ్ళంకి వెళ్లే మార్గంలో ఉన్నటువంటి రైల్వే ట్రాక్ బ్రిడ్జి దగ్గర వర్షాకాలంలో ఎక్కువగా నీరు జమ కావడంతో చెరువుల మారింది. నీరు మొత్తం ఒకేదగ్గర ఉండడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా మారింది, ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులకు చాలా ఇబ్బంది మారింది.అలాగే వాహనం ఇంజిన్ పూర్తిగా నీటిలో మునిగిపోతుంది బైక్ కు వెనుక్కున్నటువంటి సైలెన్సర్లో కి నీరు వెళ్లడం వలన బైక్ పై ఉన్నటువంటి వ్యక్తులు అదే వాటర్ లో నుండే నడుచుకుంటూ వెళ్ళవల్సిన పరిస్థితి ఏర్పడింది.బైక్ పూర్తిగా డ్యామేజ్ అవుతుంది మరియు సీసనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వెంటనే బ్రిడ్జి దగ్గర నీటిని తొలగించి ప్రయాణికులకు మార్గం సుగమమ్ చేయాలి. నీరు నిల్వ ఉండకుండా బ్రిడ్జి నిర్మించిన సౌత్ సెంట్రల్ రైల్వే ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి. రైల్వే చిన్న వంతెన నిర్మించి దాదాపు 5 సంవత్సరాలు పూర్తయినా కూడా ఏలాంటి మరమ్మతులుగాని అభివృద్ధి గాని లేకుండా పోయింది.మన నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గార్లు గతం లో అయినా, ఇప్పుడయినా అనేక సార్లు ఇదే రామన్నపేట,సిరిపురం రోడ్ వెంట రావడం జరిగింది కానీ ఏనాడు ఈ విషయం మీద దృష్టి పెట్టలేదు కనీసం ఇప్పుడైనా ఏ విషయం పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను..

# రైతులెవరూ అధైర్యం పడవద్దు..

- తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కోనుగోలు చేస్తుంది.
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 13:** ఆకాల వర్షం కారణంగా రామన్నపేట మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామల్లో తడిచిన వరి ధాన్యాన్ని పరిశీలించి., రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని దైర్యం చెప్పిననకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే తో పాటు చౌటుప్పల్ ఆర్డీవో రామన్నపేట ఎమ్మార్వో వివిధ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులను పరామర్శించారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :-10 సెంటీమీటర్స్ వర్షం కారణంగా ధాన్యం తడిచింది.పరిస్థితి తెలిసిన వెంటనే అధికారులతో కలిసి పంట నష్టం పరిశీలించడం జరిగింది.తడిచిన ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేస్తాం..ఎవరూ అధైర్య పడవద్దు..మీ ధాన్యం కోనుగోలు అయే వరకు జాగ్రత్త పడండి..ప్రభుత్వ పరంగా ధాన్యం కోనుగోల్లను వేగవంతం చేస్తాము..రానున్న రోజుల్లో వర్షాలు ఇంకా ఉన్నాయి కాబట్టి, రైతులు జాగ్రత్తగా ఉండాలి..ఈ కార్యక్రమంలోచౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డిరామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్రామన్నపేట సిఐ ఎన్. వెంకటేశ్వర్లు సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డికాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుసర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులుగంగుల వెంకట రాజిరెడ్డిపూస బాలకిషన్ రామిని రమేష్ బొడ్డు సురేందర్రావుమేడి రవిచంద్ర మహిళా మండల అధ్యక్షురాలు గాదే. శోభారాణి యువజన నాయకులు ఎండి అక్రమ్ కొమ్మ శేఖర్గోదాసు పృథ్వీరాజ్ వనం .చంద్రశేఖర్ మహ్మద్. జమీరుద్దీన్ బత్తుల. నవీన్ కుమార్ సాల్వేర్. లింగం కోనూరు కృష్ణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో రెడ్ డే వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 13:** షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో నేడు పాఠశాల ఆవరణలో రెడ్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రతి ఒక్కరూ ఎరుపు రంగు దుస్తులను ధరించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఎరుపు రంగుకు సంబంధించిన టెడ్డి బేర్స్ ను వివిధ వస్తువులను వాటికి సంబంధించిన పండ్లను ఒక దగ్గర సమకూర్చి ఏ రకాలైన పండ్లు మరియు పదార్థాలు ఎరుపు రంగులో ఉన్నాయో గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల పూర్వ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు వివిధ రకాలైన రంగులను పరిచయం చేస్తూ కొన్ని వస్తువులు అదే రంగులో ఉంటాయని పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాథమిక విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు కూడా ఎరుపు రంగు వస్త్రాలను ధరించి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# అకాల వర్షానికి నష్టపోయిన ప్రతి రైతుకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి

- అధిక వర్షాల వలన పచ్చిధాన్యాన్ని కూడా క్వింటాలకు 2390 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్
- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట
- టిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 13:** రామన్నపేట మండల వ్యాప్తంగా గత అర్ధరాత్రి నుంచి కురిసిన అతి భారీ వర్షానికి మార్కెట్లో పోసిన వరి ధాన్యం పూర్తి ముద్దగా తడిసి చాలామంది రైతుల వడ్లు ఐదు నుంచి పది క్వింటాల వరకు అతి భారీ వర్షం లో కొట్టుకొని పోవడం జరిగినది వరి పొలాలు కోసి 20 రోజులు కావస్తున్న నేటికీ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం అతి భారీ వర్షాల వలన ప్రభుత్వం ముందస్తు అంచనా వేయకపోవడం ఈరోజు రైతు నష్టానికి కారణం కావడం జరిగినది మార్కెట్లో సరియైన వసతులు లేక రైతులకు కావలసిన వసతులు లేకపోవడం వలన ఇలాంటి నష్టం జరిగిందితక్షణమే మండల వ్యాప్తంగా ప్రతి రైతుకు కావలసిన తార్పాలిన్ ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని తెలిపినారు మండల వ్యాప్తంగా గత రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయినారుప్రభుత్వానికి ముందస్తు చూపు లేక గతంలో రైతులు యూరియా దొరకక అన్నమో రామచంద్ర యూరియా మహాప్రభువు అంటూ పడిగాపులు కాసి అప్పు తెచ్చి వ్యవసాయం చేసిన నాడు యూరియా నష్టాన్ని మరువకముందుకే రైతుకు మరో పిడుగు లాగా మార్కెట్లో వడ్లు కొట్టుకోకపోవడం ఉన్న పంట పొలాలు నేలమట్టం కావడం ద్వారా దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఏడ్చిన రాజ్యం బాగుండదని నాడు కేసీఆర్ ప్రభుత్వం రైతును అన్ని రకాల ఆదుకుంది అని పంట నష్టం జరిగిన రైతులకు కూడా అధికారుల ద్వారా అంచనా వేయించి నష్టపరిహారం ఇచ్చింది అని గుర్తుకు చేసినారుపల్లివాడ గ్రామంలో కురిసిన అకాల వర్షానికి సుమారుగా గ్రామంలో ఉన్న ప్రతి రైతు మార్కెట్లో వడ్లను పోయడం ద్వారా వర్షానికి ఐదు నుంచి పది గంటల వరకు వరదల్లో పోవడం ద్వారా ప్రతి రైతుకు ప్రభుత్వం అధికారుల ద్వారా అంచనా వేయించి వారికి పదివేల రూపాయలు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని అదేవిధంగా మండల వ్యాప్తంగా కోయడానికి సిద్ధంగా ఉన్న వరి పొలాలను వేరడానికి సిద్ధంగా ఉన్న పత్తి పంటలు భారీ వర్షానికి నేలమట్టం కావడం ద్వారా నేడు ఒడ్లు పత్తి మూస తిరగడం జరుగుతున్నది తక్షణమే ప్రభుత్వం మండల వ్యాప్తంగా అధికారుల ద్వారా సర్వే చేయించి ప్రతి రైతుకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలనిమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ డిమాండ్ చేసినారుఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ నాంపల్లి లింగయ్య గ్రామ కార్యదర్శి నాంపల్లి నరసింహ నాయకులు కర్రె శ్రీనివాసులు నాంపల్లి నరసింహ దండిగా నాగరాజు మాదాసు రమేష్ దండిగ రమేష్ కళ్లెం స్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభకు ప్రతిఫలం... తల్లిదండ్రుల కృషికి గుర్తింపు

- బిజెపి సీనియర్ నాయకుడు అందె బాబయ్య
- డిప్యూటీ కలెక్టర్ అనుమిత్రకు సన్మానం
- ఘనంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య
- సన్మాన కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్13:** షాద్ నగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన న్యాయవాది అంజయ్య,భాగ్యమ్మ దంపతుల కుమార్తె అనుమిత్ర ఇటీవల నిర్వహించిన గ్రూప్ పరీక్షల్లో ఘనవిజయం సాధించి డిప్యూటీ కలెక్టర్గా నియమితులై, సెప్టెంబర్ 27న విధుల్లో చేరిన సందర్భంలో, షాద్ నగర్ ప్రాంతం గర్వించదగిన ఘనత సాధించింది.ఈ సందర్భంగా షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య , షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ , మాల్చలం మురళి, జంబుల నర్సిములు, మాల్చాలం రాము, అడ్వకేట్ కాసోజు శివ లీగల్ సెల్ తదితరులు అనుమిత్రను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఆమె తండ్రి న్యాయవాది అంజయ్య,కుంటబడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మ లను కూడా అభినందనలతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ...నిజమైన ఆనందం పిల్లలు ఎదిగినప్పుడు, వారి కృషి ఫలించి కుటుంబానికీ, ప్రాంతానికీ గౌరవం తెచ్చినప్పుడు లభిస్తుంది. అనుమిత్ర వంటి విద్యార్థులు యువతకు ఆదర్శం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేసిన చైర్మన్,వైస్ చైర్మన్



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 13:** రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్ భుక్య నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి రైతులకు సోమవారం టార్పాలిన్ లు ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్కెట్ కు ధాన్యం తెచ్చిన ప్రతి రైతుకు టార్పాలిన్ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీలో 1200 టార్పాన్లు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు అధికారులను సంప్రదించి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కూనూరు కృష్ణ, సాల్వేర్ లింగం, , రవి, రాపోలు ఉపేందర్, కొండం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అమలు చేయకుంటే ఉద్యమం చేస్తాం


**- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: బండి రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 13:** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయకుంటే మరో బీసీ ఉద్యమం తప్పదని బీసీ సంఘం మండల అధ్యక్షుడు బండి రమేష్ హెచ్చరించారు. అనంతరం సోమవారం తొలి అక్షరం మీడియాతోఆయన మాట్లాడుతూ.. బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అన్నారు. చట్టబద్ధత లేకుండా రిజర్వేషన్లు ఇచ్చామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకపోవడం బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోందన్నారు.బీసీలకు హామీ చేసిన రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని, లేకపోతే బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతుందని ఆయన హెచ్చరించారు.

# మదర్ డైరీ రక్షణ కోసం ఆలేరులో రౌండ్ టేబుల్ సమావేశం

- పాల రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 5 రూ.ల ఇంసెంటివ్ వెంటనే చెల్లించాలి
- మదర్ డైరీని కాపాడుకొని ప్రజలను అదుకుందాం
- అఖిలపక్షం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** మదర్ డైరీని రక్షించుకోవడం, పాల రైతుల హక్కులను కాపాడుకోవడం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆలేరులో సోమవారం రోజున రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ,పాల రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పాల రైతులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి.అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన లీటరుకు ?5 ఇన్సెంటివ్ను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలి అని వారు కోరారు. “మదర్ డైరీ రైతుల ఆదాయానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారం. దాన్ని కాపాడుకోవడం అంటే ప్రజల జీవనోపాధిని రక్షించుకోవడమే” అని తెలిపారు.మదర్ డైరీ రక్షణకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.ఈసమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు,రైతు సంఘాల ప్రతినిధులు,పాలు సరఫరా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బోరబండలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం

### - పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లా బిఆర్ఎస్ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లో భాగంగా బోరబండ డివిజన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులకు ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ సన్నాక సమావేశానికి క్లస్టర్ ఇన్చార్జిలు మరియు బూత్ స్థాయి మెంబర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్,గ్యాదరి కిషోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బొల్లా మల్లయ్య యాదవ్,భగత్ యాదవ్, కోటిరెడ్డి,చింతల వెంకటేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ అక్టోబరు 28న చౌటుప్పల్ లోని ఎస్ యం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహా సభను విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరాంమూర్తి గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్,తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్లు తుర్కపల్లి మండలంలోని కల్లుగీత కార్మికులకు పిలుపునిచ్చారు. తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్,వేల్పుపల్లి, ఇబ్రహీంపూర్,గంధమల్ల, ముల్కలపల్లి,మంచిరోని మామిన్లు గ్రామాల్లో సోమవారం నాడు కల్లుగీత కార్మికులతో కలిసి ఈ నెల 28న చౌటుప్పల్లో జరిగే 4వ జిల్లా మహా సభ కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి, ముల్కలపల్లి,వెంకటాపూర్,వేల్పుపల్లి, ఇబ్రహీంపూర్,మంచిరోని మామిన్లు,గంధమల్ల గ్రామాలకు చెందిన గీతా కార్మిక సంఘం నాయకులు, కల్లుగీత కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

### - నియోజకవర్గ అభివృద్ధిపై నిరంతర పర్యవేక్షణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 13:** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ హెచ్చరించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో నీటిపారుదల శాఖ అధికారులతో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని సాగునీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా చూడాలని, ఇక్కడ సమస్య తలెత్తిన వాటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించి రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. శాసనసభ్యునిగా ఎన్నికైన దగ్గర నుండి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వాటి పరిష్కారానికి



అధికారులకు తగు సూచనలు చేస్తూ ముందుకు సాగుతున్న శాసనసభ్యుని నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు వర్షాలతో వరదలు వచ్చినప్పుడు తక్షణమే ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రైతులకు, ప్రజలకు తానున్న అంటూ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చర్యలు చేపడుతూ పనులు చేస్తున్న శాసనసభ్యులు మురళి నాయక్ సేవలు ప్రశంసనీయమని పలువురు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో గతంలో అనేకమంది శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ ప్రజల పట్ల ఇంత శ్రద్ధ చూపిన నాయకుడు లేడని ప్రజలు పేర్కొంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు సాగుతున్న శాసనసభ్యులు అధికారులను ఎప్పటికప్పుడు పనుల విషయంలో పురమయిస్తూ విధుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ ఇరిగేషన్ శాఖ పై దృష్టి సారించలేదు. కనీసం ఇరిగేషన్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయలేదు. ఎమ్మెల్యేగ గెలిచినప్పటి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ లు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇదే క్రమంలో నీటి పారుదల శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి మానుకోట రికార్డు బ్రేక్ చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. గతంలో నిర్మించిన కెనాల్ లో డిబిఎం కెనాల్ పూడికతో నిండి చెట్ల పొదల ముళ్ళ పోదలతో నిండిపోయి డిబిఎమ్ కెనాల్ ద్వారా నీరు వెళ్లకుండా ఇబ్బందులకు గురవుతుందని ఇకనుండి కెనాల్ లో పూడిక నిలువలు ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారూ. అలాంటి ఘటనలు పునరావృతం అయితే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్సీ రామకృష్ణ,ఈఈ వీరస్వామి, ఈఈ అప్పయ్య, ఏఈఈ శ్రావణి పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల సమావేశం అంబర్పేట్‌లో ఘనంగా నిర్వహణ

### ● ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ టీపీసీసీ అబ్జర్వర్ మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 13:** ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం అంబర్పెట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సమావేశం ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ టీపీసీసీ అబ్జర్వర్ మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ సృజన్ అభియాన్ -




తెలంగాణ కార్యక్రమం భాగంగా ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నాయకత్వ ఎంపికలో ప్రజల భాగస్వామ్యం, అంతర్గత ప్రజాస్వామ్య సుస్థిరత వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలోంచి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఏఐసీసీ అబ్జర్వర్లు స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. నాయకుల అభిప్రాయాలను సేకరించి, టీపీసీసీ మరియు ఏఐసీసీకి నివేదిక సమర్పిస్తాం. ఈ విధానం పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరచడమే లక్ష్యం, అని అన్నారు. అలాగే టీపీసీసీ అబ్జర్వర్ మరియు పాలకుర్తి ఎమ్మెల్యే శ్యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఈ కార్యక్రమం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తెస్తుంది. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల అభిప్రాయాలను గౌరవించే పార్టీ. ప్రజలే నాయకులను నిర్ణయించాలి అన్న స్ఫూర్తితో పార్టీ ముందుకు సాగుతుంది,"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్య లో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బెస్ట్ అవైలబుల్ బకాయిలు విడుదల చేయాలి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 13:** బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకునే విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు సోమవారం పాఠశాల ముందు ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ముందుకు రావడం లేదని, ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కింద రూ.42 వేలచొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కార్పొరేట్ విద్యాసంస్థలు భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావడం లేదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని దళిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు




మధ్యలోనే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల బకాయిల చెల్లించి ఎస్సీ విద్యార్థుల విద్య సజావుగా సాగేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి హెచ్.మహేందర్, కోశాధికారి



శివార్ల నగేష్ బాబు, పెద్ద వంగర మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నరసింహుల పేట మాజీ జెడ్పిటిసి ధర్మారపు వేణు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు హెచ్ యాకయ్య, తల్లిదండ్రులు ఆంజనేయులు, వేర్పుల ఐలయ్య, అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అమీర్, ఆడెపు కిషోర్,రవి వెంకన్న పాల్గొన్నారు.

# రాజకీయ స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**క్రీడాకారులతో నేను రాజకీయం చేయను**

**క్రీడాకారులారా నేను మీకు ఉన్నాను..**

**అన్ని వర్గాలు స్వేచ్ఛగా క్రీడలు ఆడుకోవచ్చు**

**ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్" కప్ అందజేత**

**ఫరూక్ నగర్ అడ్డు జట్టుదే గెలుపు**

**రూ .1 లక్ష రూపాయల నగదు విజేతలకు అందజేత**

**రన్నరప్ జట్టుకు రూ.50వేల నగదు పురస్కారం**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 13:** షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడాకారులు పార్టీలు, కులమతాలు, ఇతర వర్గాలు అనే ధ్యాస లేకుండా కేవలం ఒక జట్టు సభ్యులమే అని భావించి స్వేచ్ఛగా క్రీడలు ఆడుకోవాలని దీనికి క్రీడాకారులకు తన వంతు అన్ని సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. విజయదశమి వారోత్సవాలను పురస్కరించుకొని "ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్" కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు పెద్ద ఎత్తున నగదు పురస్కారంతోపాటు ట్రోఫీలను అందజేశారు. ముఖ్యంగా టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేకంగా నగదు బహుమతితో పాటు మెడల్స్ అందజేశారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన అడ్డు క్రికెట్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడంతో వారి జట్టు సభ్యులకు మెడల్స్ తో పాటు క్రికెట్ భారీ ట్రోఫీని అదేవిధంగా ఒక లక్ష రూపాయలు నగదును అందజేశారు. అదేవిధంగా రన్నర్ ఆఫ్ టీం కోసం 50 వేల నగదు మరో ట్రోఫీని మెడల్స్ ను క్రీడాకారులకు స్వయంగా అందజేశారు. స్పెక్ట్రా వెంచర్ అధినేత జగన్మోహన్ రెడ్డి సమర్పించిన ఈ క్రీడలకు ఆయన పేరిట ట్రోఫీలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..తన దృష్టిలో క్రీడలు ఎంతో గొప్ప వని అన్నారు. 64 కళలలో క్రీడలు కూడా ఒకటని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి తమ ప్రతిభను



కనబరిచితే జాతీయస్థాయిలో వచ్చేందుకు పూర్తి సహకారం ఇక్కడ లభిస్తుందని అన్నారు. మూడు కోట్ల రూపాయలతో క్రీడలకు వనరులను నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ప్రపంచస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చే విధంగా స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకే గుర్తింపు ఉంటుందని పైరవీలు చేసుకునే క్రీడాకారులకు గుర్తింపు ఉండదని అన్నారు. గత పాలకులు క్రీడలను విచ్చినం చేశారని విమర్శించారు. పార్టీలను విభజించి వర్గాలను విభేదించి క్రీడలు కొందరు స్వార్థంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల సీజన్లు వస్తే వాటిని అనుసరించి ఓట్ల కోసం గ్రామీణ క్రీడాకారులను చేరదీసి టోర్నమెంటులు పెట్టారని గుర్తు చేశారు. తనకు అలాంటివి నచ్చవని అన్నారు. నిస్వార్థంగా క్రీడలు నిర్వహించాలని కోట్ల స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దని అన్నారు. తను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం క్రీడలకు పెద్ద ఎత్తున సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి వారికి మెడల్స్ అందజేశారు. **నాది నేషనల్ ఫ్రంట్ టీం..** నేను కూడా క్రికెట్ టీంను ఏర్పాటు చేస్తా నేషనల్ ఫ్రంట్ నా టీం నామకరణం అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో నవ్వులు పూయించారు. క్రీడలపై తనకు ఎంతో ఆసక్తి ఉందని ఈ మధ్యకాలంలో హైదరాబాద్ క్రీడాకారుడు తిలక్ పాకిస్తాన్ పై ఆడిన తీరు చూసి ఆశ్చర్యం చెందానని అన్నారు. ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ చూస్తూ పడుకున్నాను అని, ఒక్కసారిగా అతడు బ్యాటింగ్ చూసి లేచి కూర్చున్నానని ఆట అలా ఆడాలంటూ అభినందించారు. ఫరూక్ నగర్ టీం సభ్యులను చూస్తుంటే తనకు ముచ్చట వేస్తుందని తాను కూడా ఒక టీం తయారుచేసుకొని మీతో క్రికెట్ ఆడదానని ఎమ్మెల్యే శంకర్ వారికి మాట ఇచ్చారు. తన టీం లో మీడియా మిత్రులు కూడా ఉంటారంటూ సభలో నవ్వులు పూజించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, అగ్గనూర్ బస్వం, పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఖాజు, లింగారెడ్డిగూడెం అశోక్, కంప్యూటర్ వరల్డ్ కృష్ణ, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి

## • శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 13 :** అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# రైతులెవరూ అధైర్యం పడవద్దు

## • తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కోనుగోలు చేస్తుంది • నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఆకాల వర్షం కారణంగా మండలంలోని దుబ్బాక,మునిపంపుల,పల్లివాడ గ్రామల్లో తడిచిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పిననకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఎమ్మెల్యేతో పాటు ఆర్డీవో,తహశీల్దార్ వివిధ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సెం, మీ,వర్షం కారణంగా ధాన్యం తడిచింది.పరిస్థితి తెలిసిన వెంటనే అధికారులతో కలిసి పంట నష్టం పరిశీలించడం జరిగింది. తడిచిన ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేస్తాం.ఎవరూ అధైర్య పడవద్దు.మీ ధాన్యం కోనుగోలు అయే వరకు జాగ్రత్త పడండి. ప్రభుత్వ పరంగా ధాన్యం కోనుగోల్లను వేగవంతం చేస్తాము. రానున్న రోజుల్లో వర్షాలు ఇంకా ఉన్నాయి కాబట్టి, రైతులు జాగ్రత్తగా ఉండాలి.

# ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

## - రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్ భుక్య నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డిలు రైతులకు సోమవారం టార్పాలిన్ లు , పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కు ధాన్యం తెచ్చిన ప్రతి రైతుకు టార్పాలిన్ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మార్కెట్ కమిటీలో 1200 టార్పాన్లు అందుబాటులో ఉన్నాయని,కావలసిన రైతులు అధికారులను సంప్రదించి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం,ఎండి జమీరుద్దీన్,గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్,కూనూరు కృష్ణ, సాల్వేర్ లింగం, రవి,రాపోలు ఉపేందర్,కొండం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పథకాలు వద్దు

## - కోతుల నుండి మమ్మల్ని కాపాడండి : మహిళలు



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 13:** ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలను రద్దుచేసి గ్రామాల్లోని కోతుల బెడద నుంచి విముక్తి కలిగించాలని గోవిందరావుపేట మండలంలో మహిళలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో కోతుల వల్ల ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దా ర్కు మహిళలు వినతిపత్రం సమర్పించారు. పది రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే రోడ్డుపై ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఉపాధి హామీ సిబ్బందితో రివ్యూ మీటింగ్ తీసుకున్న డిఆర్డీఓ నాగిరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున ఉపాధి హామీ పథకం సిబ్బందితో యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డీఓ నాగిరెడ్డి ఉపాధి హామీ పనులకు సంబంధించి రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు నాయక్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్, శ్రీశైలం, యాదిరెడ్డి, నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రావణ్ కుమార్, మజీద్ పాల్గొన్నారు.

# అనుకోకుండా వచ్చిన వర్షానికి తడిసి ముద్దైన వడ్లు

- దిక్కుతోచనలో స్థితిలో రైతులు
- ఎవ్వరికీ పిర్యాదు చేయాలో తెలియక ఆయోమయానికి గురైన రైతులు
- రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అంటున్నారు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఆత్మకూరు, వలిగొండ, రామన్నపేట,మండలాల్లోని గ్రామాల్లో ప్రభుత్వం వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో ఆదివారం రాత్రి గంటలు 3-30 నిమిషాలకు అనుకోకుండా వచ్చిన వర్షం వలన కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పోసిన వడ్లు తడిసి ముద్దైనవీ. రైతులు ఉదయం వడ్లుపోసిన స్థలానికి వచ్చి చూడగా వడ్లు తడిసి ముద్దైనవీ. చూసి దిగులుతో దిక్కుతోచని స్థితిలో దిక్కులు చూడడం ఏమి చేయాలో అర్థం కాకా ఉండిపోయారు.ఆయా మండల విలేకరులు మండల తహశీల్దార్లకు చరవాణిలో సమాచారం అందించగా వారు సంబంధితాధికారులకు సమాచారం చేరవేసినారు.రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీకి చెందిన రైతు దేవిరెడ్డి సత్తిరెడ్డి వడ్లలోకి నీరు చేరడంతో వడ్లను నీటినుంచి నానా ఇబ్బందులు పడి వడ్లను తీయడం జరిగింది. వారి బాధను చూసిన ఇతర రైతులు ఓదార్పును అందించారు.త్వరగా కోనుగోలు కేంద్రాలు ప్రారంభించి వడ్లను కోనుగోలు చేయాలని తడిసి ముద్దైన వడ్లను కూడా కోనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వానికి సంబంధితాధికారులను కోరుతున్నారు.

# వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## • సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.సోమవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఐకెపి సెంటర్లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ తడిసిన వరి ధాన్యాన్ని కళ్ళములో నేర్పుతూ నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని రైతులు పండించిన పంటలు ఐకెపి సెంటర్లో మార్కెట్లోకి తీసుకొస్తే కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని వర్షాలతో రైతులు ఆరుగాలం పండించిన పంట నీళ్లలో మునిగిపోతున్నదని రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం పనిచేస్తుందని రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇవ్వకపోగా పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో ఎందుకు ఆలస్యం అని వారు ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదేవిధంగా వరి చేనులు వరదలలో మునిగిపోయిన వరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య మరిపెల్లి మల్లయ్య బండ వీరయ్య మరి పెల్లి రాములు జోగు సాయిలు కూరెల్ల బిక్షం మారబోయిన ఎల్లయ్య సంతోష మారుపాక లక్ష్మి ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కపాస్ కిషను యాప్ గురించి అవగాహన



**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 13:** నర్సింహులపేట మండలం లోని.రూప్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి వివరించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.నరసింహుల పేట మండల పరిధిలోని భూమిలో పంటలు సాగు చేస్తున్న రైతులందరూ మీ యొక్క పంట వివరాలను తప్పక సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల క్రాప్ బుకింగ్ యాప్ లో అక్టోబర్ 25, 2025 కల్లా నమోదు చేసుకోవాలని తెలుపుతున్నాము. మనకు ఈ సంవత్సరం పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా జరుగుతాయని, క్రాబ్ బుకింగ్ నమోదైన సర్వేనెంబర్లలో మాత్రమే స్లాట్ బుకింగ్ జరుగుతుందని, వరి పంటలు అయితే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పంట కొనుగోలు జరుగుతుందని తెలుపుతున్నాను. కావున, ప్రతి ఒక్క రైతు తమ యొక్క పంటను క్రాప్ బుకింగ్ యాప్ లో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నమోదు చేసుకోవాలని తెలుపుతున్నాను. బొజ్జన్నపేటముంగిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని వరి పంటలను పరిశీలించడం జరిగింది. మండలంలో వరి 5720 ఎకరాలలొ సాగు చేస్తున్నారు. వరి పంటలు ఈ సీజన్ కి సుడిదోమ, బ్యాక్టీరియా ఎండు తెగులు మరియు అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నది. కాబట్టి, సుడిదోమకి Buprofezin 25% SG లేదా పిచికారి చేయాలని అన్నారు అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే 75% WP లేదా 50% పిచికారి చేసుకోవాలని తెలుపుతున్నాను. బ్యాక్టీరియా ఎండు తెగులు ఉధృతి ఉన్నట్లయితే నివారణలి ఈ సమయం లో యూరియా వెయ్యవద్దు.మురుగు నీరు నిలవ ఉంచవద్దు. ఎప్పటి కప్పుడు మురుగు నీరు బయటకు పంపించి కొత్త నీరు పెట్టుకువాలి.పోటాష్ ఎరువులు ఎకరాకు 20 నుండి 25 %ఎస్త్రం% వేసుకోవాలి. అప్పటికి అదుపు కాకపోతే పోషామైసిన్ లేదా బాక్ట్రీయ మైసిన్ లేదా ప్లాంటోమైసిన్ ఎకరాకు 40 గ్రాములు పిచకారి చెయ్యాలి, వారం లో రెండు సార్లు పిచకారి చేసుకోవాలి. సుంకూ పోసుకోకపోతే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు ఒక లీటర్ నీటికి మరియు ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు ఒక లీటర్ కి కలిపి పిచకారి చెయ్యాలి. సుంకూ పోసుకున్న తరువాత కాపర్ మందును అసలు పిచకారి చెయ్యవద్దు. రైతులకు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి: కె. కళ్యాణి, రైతులు రామ్మూర్తి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గున్నారు.అనంతరం వినయ్ కుమార్ మాట్లాడుతూరైతులెవరు అనుమతి లేని, ఎక్స్పైరీ తేదీ దాటిన పురుగు మందులు, ఎరువులు మరియు బయో మందులు ఎవరు కొనుగోలు చేయవద్దు అని తెలుపుతున్నాను. అన్నదాతలు పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్ రషీద్ సంబంధిత డీలర్ దగ్గర నుండి తీసుకోవాలని కోరుతున్నాను. ఎవరైనా గ్రామాలలో తిరిగి పురుగుమందులు, ఎరువులు అమ్ముతున్నట్లయితే ఫిర్యాదు చేయాలని మండల రైతులను ఆయన కోరారు

# కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన

## • సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి న్యాయ వ్యవస్థ రాజ్యాంగం మీద దాడిచేయడమే




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 13:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే.చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనను చేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్ అనుబంధ సంఘాలతో నల్ల జెండాలతో మహాధర్నా నిర్వహించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని,ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. దళితుడు సుప్రీంకోర్టు సిజెఐ అయినందుకు ఓర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు,న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా,అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌ రవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మహేందర్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య మాదిగ,బోయ లింగస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ,కందుల నరసింహ, బండారి శివశంకర్, కోళ్ల జాంగిర్, కందుల నరసింహ,ఎంపిటిసి రామస్వామి,బుర్ర నరసింహ, కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే రంగన్న



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 13:** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాలలో పాలన వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు నెలకొన్నాయని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్య వీధి దీపాలు అస్తవ్యస్తంగా మారాయని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు జరిపి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాటాలు చేసి ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నాం వెంకటేశ్వర్లు , సైదమ్మ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 14:** ప్రజలకు మెరుగైన విద్యుత్ ను సరఫరా చేయాలని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అన్ని మండలాల విద్యుత్ సరఫరా పరిస్థితులు,లో వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాలపై శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ప్రతినిధులు తెలియజేసిన సమాచారం ను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదిక అందజేసి సమస్యలు పరిష్కరించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా, సాంకేతిక కారణాలు లేకుండా చూడలని, విద్యుత్ అంతరాయం జరిగితే క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తప్పవని, ప్రజానీకానికి మెరుగైన విద్యుత్ సరఫ రా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన కబడ్డీ టోర్నమెంట్‌లో డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్









**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్. 13:** మండలంలోని కొమ్ములవంచ గ్రామం ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభం అయిన అండర్ 19 బాలబాలికల కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రితో ముగిసినవి. చివరి రోజు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వం విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ గారు పాల్గొనడం జరిగింది... అలాగే పోస్టల్ డిపార్టుమెంటు కబడ్డీ కోచ్ తెలుగు టైటాన్స్ మాజీ కోచ్ సుర్వి వెంకటేష్, సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నర్సింహారావు లు పాల్గొన్నారు. బాలికల విభాగములో **ప్రథమ స్థానం :** మహబూబునగర్ జిల్లా సాధించగా, **ద్వితీయ స్థానం:** మెదక్ జిల్లా **తృతీయ స్థానం :** వరంగల్ జిల్లా **తృతీయ స్థానం :** ఆదిలాబాద్ జిల్లా వారు గెలుపొందారు. బాలుర విభాగములో **ప్రథమ స్థానం :** వరంగల్ జిల్లా గెలుపొందగా **ద్వితీయ స్థానం:** మహబూబునగర్ జిల్లా **తృతీయ స్థానం :** నల్గొండ జిల్లా **తృతీయ స్థానం :** హైదరాబాద్ జిల్లా వారు గెలుపొందారు. గెలుపొందిన జట్టుకు జాతీయ కబడ్డీ క్రీడాకారులు కబడ్డీ ఆర్గనైజింగ్ చైర్మన్ తోట సురేష్ ఆయన సతీమణి భవాని లుబహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్టార్ స్పోర్ట్స్ తెలుగు టివి కామెంటర్ మాధవి బండారి , SGF సెక్రటరీ సత్యనారాయణ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఐలయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం మండల విద్యా వనరుల అధికారి రామ్మోహన్రావు ఎస్ఎఫ్ఐ మోహబాత్ జిల్లా కార్యదర్శి గండి సత్యనారాయణ డివైఎస్ఓ అధికారిని మహబూబాబాద్ జిల్లా ఓ జ్యోతి ప్రో కబడ్డీ వెంకటరత్నం మాజీ ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ మహబూబాద్ జిల్లా, జిల్లా పరిషత్ హై స్కూల్ నరసింహులపేట పిడి శంకర్ నాయక్, డొనికెన లక్ష్మయ్య, చంద్ర భాను. వరప్రసాద్. మైదం మల్లయ్య, అమీర్ పాషా, తదితరులు

# సీపీఆర్పై అవగాహన పెంచాలి: జిల్లా వైద్య అధికారులు




**తొలి అక్షరం/ములుగు 13:** అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకూలిన వ్యక్తి ప్రాణాలు కాపాడే సీపీఆర్ (కార్డియో పల్మనరీ పునరుజ్జీవనం) ప్రక్రియపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పవన్ కుమార్, శ్రీకాంత్ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గుండె స్తంభించిన సమయంలో రక్త ప్రసరణకు సీపీఆర్ ఉపయోగపడుతుందన్నారు

# నరకప్రాయం ఆ రహదారి..! పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు

- ఖమ్మం వరంగల్ రహదారులపై పెద్ద పెద్ద గుంతలు
- వాహనదారులు ఆందోళన
- అభివృద్ధిలో రవాణా వ్యవస్థ ప్రధానమైనది.







**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 13:** అభివృద్ధిలో రవాణా వ్యవస్థ ప్రధానమైనది. ఆ ప్రాంతం అభివృద్ధి అక్కడి రహదారులను చూస్తే అర్థమవుతుంది. ప్రజల జీవన వ్యవస్థలో రహదారుల పాత్ర ముఖ్య భూమిక. మానవుడి గమ్య స్థానం ఏదైనా జీవనయానం రోడ్డు లేకుండా ముందుకు సాగదనేది జగమెరిగిన సత్యం. అంత ప్రాధాన్యత ఉన్న రోడ్లు ఖమ్మం వరంగల్ జాతీయాలు రహదారి 365 గల అవేరోడు లో దంతాలపల్లి నరసింహుల పేట ఎక్స్ రోడ్ మరిపెడ. తొర్రూర్ పెద్ద పెద్ద గుంతలు పట్టించుకోని అధికారులు దయనీయంగా మారాయి. దంతాలపల్లి నుండి మరిపెడ సుమారు 20 కి.మీ ఆర్ అండ్ బీ రోడ్డు నరకప్రాయంగా మారింది. అడుగడుగునా గుంతలతో ప్రయాణికులకు చుక్కలు చూపుతూ.. ప్రాణ సంకటంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలసత్వం వెరసి రెండేళ్ల కింద టెండర్లు పూర్తయినా రోడ్డు పనులు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారాయి. ఇది ప్రధాన రహదారి పరిస్థితి.ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులపై గుంతలను మట్టి పోసి ప్రజలను ఆదుకోవాలని అధికారులను కోరారు.

# పోలియోను నిర్మూలిద్దాం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 13:** ఈ సమాజంలో పోలియోను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆర్టీసీ బస్ స్టాండ్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, డిఎం అండ్ హెచ్ ఓ విజయ లక్మి, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, కరుణాకర్, కొప్పునూరి ప్రవీణ్, నక్క బలరాజ్,యాదిగిరి యాదవ్, మాధవలు యాదవ్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,జయ ప్రకాష్, రవితేజ, బాల గంగ దర్ తిలిక్, సీతారాం ప్రభు, అనిల్, రాజు నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభినయంతో అలరించిన చిన్నారి




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 13:** అద్భుతమైన ఆహాభావాలతో, అభినయంతో అలరించిన చిన్నారి నృత్యం వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. దేవీ నవరాత్రుల సందర్భంగా మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సంగీత నృత్య నిరాజనం, హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో ఆదివారం కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో పట్టణానికి చెందిన ప్రభోదయ డాన్స్ ,మ్యూజిక్ గురువు రంజు ప్రవీణ శిష్యురాలు అక్షయ చేరి యశోద కు శిశువితాడు గానంపై ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, అభినయ ఆహాభావాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అదేవిధంగా చిన్నారులు సిద్ధి వినాయక, పుష్పాంజలి, రామ రామ, ముద్దుగారే యశోద గానాలపై హితిక, మోక్ష, ఉషశ్రీ, ధృవిక, నిఖిత ఇచ్చిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అభిమానులను ఎంతగానో అలరించాలి. చిన్నతనం నుంచి నృత్య కలపై ఆసక్తి కలపరుస్తూ ఉన్న చిన్నారులను అభినందిస్తూ ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.

## వరదలో కొట్టుకుపోయిన మేము సైతం అంటూ పిల్లలు



**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 13:** ఈరోజు వలిగొండ మార్కెట్ యార్డ్ లో కొట్టుకుపోయిన ధాన్యాన్ని తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని కి తోడుగా, మేము సైతం అంటూ పిల్లలు, నీటిని ఎత్తిపోశారు, ఈ దృశ్యాన్ని, పత్రికా విలేకరులు, ఆమె చేస్తున్న పనికి సంతోషం వ్యక్తం చేశారు, ఆడుకునే వయసులో, తల్లిదండ్రులకు చేదోడువాదడిగా ఉండడం, ఇప్పటి నుండే అలవాటు నేర్చుకుంటున్నారు...

# మన వార్డు మన భాధ్యత పేరుతో ఎన్నికల ప్రచారం



**తొలి అక్షరం/కడప అక్టోబర్ 13:-** మన వార్డు మన పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పటాన్ జబీర్ అలీ ఖాన్ నగరంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందవలసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా వారికి ఏమైనా అవసరాలు ఉంటే పార్టీ తరపున సహాయ సహకారాలు సలహాలు అందించి ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలు అందిస్తారని ప్రజలను కోరారు. ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్మాస్పేట బ్రాంచ్ ఇన్చార్జి షబ్బీర్ భాష, మరియు వారి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప అభివృద్ధి నా లక్ష్యం




**తొలి అక్షరం/కడప అక్టోబర్ 13:-** కడప నగరంలోని ఓం శాంతి నగర్ లో సోమవారం కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి రోడ్డుకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కడప నగరంలోని ఓంశాంత కాలనీలో ఎన్నో ఏళ్ల నుంచి నోచుకోని రోడ్డు నెంబర్ 17 లో రోడ్డు అండ్ డ్రైనేజీ కాల్వకు కొరకు ప్రభుత్వం నుంచి 17 లక్షల రూపాయలు వెచ్చించి ఈరోజు భూమి పూజ చేశాం అలాగే రోడ్డు నెంబర్ 21 లో కూడా రోడ్డు కోసం ప్రభుత్వం నుంచి నిధులకు అప్రూవల్ పెట్టాము అక్కడున్న కొంతమంది మహిళలు ఎమ్మెల్యే కొచ్చి మాకు రోడ్లు సరిగా లేవు సకాలానికి నీరు రాలేదు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది వానలు వస్తే విపరీతమైన దోమలు చిన్నపిల్లలు ముసలి వాళ్లు జ్వరాలతో అనేక సమస్యలతో పోరాడుతున్నామని ఆమె వద్దకు వచ్చి మనవి చేస్తున్నారు వెంటనే ఎమ్మెల్యే మాధవి చెల్లించి ఎక్కడున్నా అధికారులకు సమస్య పరిష్కారం త్వరగా ఏ విధంగా చర్యలు చేపట్టాలని సీరియస్గా ఆదేశాలు జారీ చేశారు ప్రజలందరికీ ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి బేస్తవారము ఎమ్మెల్యే మాధవి రెడ్డి గ్రీవెన్స్ సెల్ ను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్, లో మడ చంద్రశేఖర్ రెడ్డి. తదితరులు టిడిపి నాయకులు ప్రజలు విరివిగా పాల్గొన్నారు..

# అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హెూమాలు



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు అక్టోబర్ 13:** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సోమవారం ఆలయ ఈ.ఓ.మరియు సహాయ కమీషనరు జే.వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తం గా హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హెూమాలు ఘనంగా నిర్వహించారు.

# కల్తీ మద్యం ఆరోపణలపై ఎక్సైజ్ సీఐ వివరణ

**తొలి అక్షరం/పులివెందుల అక్టోబర్ 13:-** అన్నమయ్య జిల్లాలో వెలుగుచూసిన కల్తీ మద్యం వ్యవహారంపై పులివెందుల ఎక్సైజ్ సీఐ చేన్నారెడ్డి మాట్లాడుతూ కల్తీ మద్యాన్ని అరికట్టేందుకే ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఉందని పులివెందుల ఎక్సైజ్ సిఐ చేన్నారెడ్డి తెలిపారు. సోమవారం పులివెందులలోని స్థానిక ఎక్సేంజ్ కార్యాలయంలో సిఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ కల్తీ మద్యని అరికట్టేందుకు ప్రభుత్వం ఎక్సేంజ్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష యాప్ ను ప్రవేశపెట్టిందని దీని ద్వారా కల్తీ మద్యం తయారీ విధానానికి ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమన్నారు.